నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | మే 18, 2024 | www.navatelangana.com

ఈవీఎం కేంద్రం దగ్గర బందోబస్తు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఈ నెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఉపయో గించిన ఈవీఎంల భద్రపరిచిన చోట గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు.శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ లో భద్రపరిచిన స్టాంగ్రూమ్‌ల బందోబస్తును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లు ఎప్పటి కప్పుడు 24/7 మూడంచెల భద్రతా నిఘా పెట్టాలన్నారు. అలాగే సీసీ కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా అధికారులకు ఆదేశాలు అధికారులు ఆదేశించారు.ఈ



కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు,అదనపు ఎస్పీ సురేష్ కుమార్, రమణా రెడ్డి వున్నారు.

తడిసిన ప్రతి వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది : కలెక్టర్

నవతెలంగాణ- మిడ్జల్



తడిసిన ప్రతి వడ్లను ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవ్వరు కూడా అధైర్యపడవద్దని కలెక్టర్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాణి పేటలో వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని మండల అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మండలంలోని వస్పుల జిల్లా ఉన్నత పాఠశాలను పరిశీలించారు. జూన్ వరకు ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులు పూర్తి చేయాలని గుత్తేందారులకు ఆదేశించారు. పనులలో నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవని తెలిపారు. పాఠశాలలో ప్రారంభమై వరకు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను జిల్లా అధికారులు తీసుకురావాలని ఆయన మండల అధికారులకు వచ్చారు. ఆయన వెంబడి తాసిల్దార్ రాజు నాయక్ మండల అధికారులు తదితరులు ఉన్నారు.

రోబోటిక్ శాస్త్ర చికిత్స ద్వారా రోగుల ప్రాణాలు సురక్షితం

- యశోద ఆస్పత్రి డాక్టర్ కే సురేందర్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వైద్యరంగంలో మారుతున్న ఆధ్యాత్మిక వైద్య పరికరాలతో రోబోటిక్ శాస్త్ర చికిత్స ద్వారా రోగుల ప్రాణాలను సురక్షితంగా ఉంచగలమని యశోద ఆసుపత్రి డాక్టర్ కె సురేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఈ జిల్లాకు చెందిన 42 సంవత్సరాల మహిళ గత ఐదు సంవత్సరాలుగా విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతూ మమ్ములను సంప్రదించిందని తెలిపారు. ఆమెకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అనంతరం ఆమెకు సర్జరీ ద్వారా చికిత్స చేసేందుకు సిద్ధమైనట్లు వారు తెలిపారు. తక్కువ మోతాదులో మత్తు ఇచ్చి అతి తక్కువ సమయంలో శరీరాన్ని కి ఎలాంటి రంధ్రాలు పెట్టకుండా రోబోటిక్ ద్వారా సర్జరీ చేయడం జరిగిందని తెలిపారు. ఆమె ప్రస్తుతం 24 గంటల్లో ఆరోగ్యంగా ఉందని వెంటనే డిశ్చార్జి చేశామని తెలిపారు. నేను 2015 నుండి ఇప్పటివరకు 350 రోబోటిక్ సర్జరీలు చేసినట్టు వారు తెలిపారు. ఈ రోబోటిక్ విధానం ద్వారా ఒకేసారి రెండు లేక మూడు రుగ్మతలను దూరం చేసే అవకాశం ఉందని తెలిపారు. ఎక్కువ నొప్పి లేకుండా తక్కువ సమయంలో పేషెంట్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ విధానం ద్వారా సర్జరీ చేస్తున్నట్లు వారు వెల్లడించారు. రోబోటిక్స్ సర్జరీ యశోద ఆస్పత్రిలోని ఆరు విభాగాలలో నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో యశోద ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్

నవతెలంగాణ హన్వాడ

రైతులు వర్షాకాలంలో తమ భూములను సారవంతంగా చేసుకునేందుకు పచ్చి రొట్టె విత్తనాలు జీలుగా 60 శాతం సబ్సిడీ మీద వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందజేశామని మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. హన్వాడ మండలంలో 30 క్వింటాళ్ల జిలుగలు అందుబాటులో ఉన్నాయన్నారు వీటన్నిటిని సబ్సిడీపై రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జీపీ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

- జీపీ కార్మికుల మండల అధ్యక్షుడు బాల బాల కిష్టయ్య



నవతెలంగాణ హన్వాడ

గ్రామపంచాయతీ కార్మికులకు అందాల్సిన పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని జీపీ కార్మికుల మండల అధ్యక్షుడు ధర్పల్లి బాలకిష్టయ్య తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలో మండలంలోని 35 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలలు నుంచి జీతాలు ఇవ్వడం లేదన్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు రెక్కాడితే డొక్కాడని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. ఐదు నాలుగైదు నెలలుగా జీతాలు అందకపోవడంతో వారి కుటుం బాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. అందుకోసం ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాములు ,వెంకటయ్య, చెన్నయ్య ,అంజయ్య ,ఆసంగారి పుల్లయ్య ,దశరథం, వెంకటయ్య,శీను,నాగరాజు,దస్తయ్య గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి పంతం నెగ్గేనా ?


- ఉమ్మడి జిల్లాలో 11 సార్లు పర్యటన
- మహబూబ్‌నగర్‌లోనే 8 సార్లు
- పుట్టింది నాగర్‌కర్నూల్, గెలిచింది మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలో ..
- ఎంపీ ఓడితే సిఎం రేవంత్‌కు పరాబవమా

రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎనుముల రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్ పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామం.మొన్న ఎమ్మెల్యేగా మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని కొడంగల్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఈయనతో పాటు ఉమ్మడి జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. పార్లమెంటు ఎన్నికలోనూ...విజయం సాధించాలన్న రేవంత్ పంతం నెగ్గుతుందా లేదా అన్న సందేహం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

70 ఏళ్ల క్రితం బూర్గుల రామకృష్ణారావు పాలమూరు జిల్లా నుంచి ఉమ్మడి రాష్ట్రానికి సీఎం అయ్యారు. ఇప్పుడు మళ్లీ పాలమూరుకు తెలంగాణకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నేను నా శక్తి మేరకు కృషి చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అనేక సార్లు జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు.పార్లమెంటు ఎన్నికల్లో రెండు స్థానాలు గెలవకపోతే అభివృద్ధిలో మనకు ఆటంకం ఏర్పడుతోందని చెబుతూ... వచ్చారు. ఎంపీగా పాలమూరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక పాలమూరు నియోజకవర్గంలోనే 8 సార్లు ఆయన పర్యటించి వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడారు. ఎంపీగా వంశీని గెలిపించి మాకు మద్దతు ఇవ్వండంటూ... పిలుపు నిచ్చారు. ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణలు బరిలో నిలిచారు. డీకే అరుణ మూడో స్థానం నుంచి రెండో స్థానానికి ఎగబాకింది. బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికలకు ముందే చేతులు ఎత్తేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలంతా బీజేపీకి మద్దతు పలికారు. దీంతో బీజేపీ రెండో స్థానానికి వచ్చింది. క్రాస్ ఓటింగ్ బలంగా జరిగితే ఇక్కడ కాంగ్రెస్ నష్టపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయి. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి గెలిచే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్ నుంచి బరిలో దిగిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరిస్థితి దయనీయంగా మారింది.బీఆర్ఎస్‌కు క్యాడర్ ఉన్నా...వారిని ఓటు వేసే దశకు తీసుకెళ్లడంలో నాయకులు విఫలమైయ్యారనే చెప్పవచ్చు. యాంత్రీకంగా పనిచేశారు తప్ప మనస్పూర్తిగా పనిచేయించలేదనే విమర్శలొస్తున్నాయి.అందుకే రెండో స్థానంలో ఉన్న బీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోయింది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లో కొంత ఊరట లభించినా...ఎమ్మెల్యేగా గెలిచిన మహబూబ్‌నగర్ జిల్లాలో



విజయావకాశాలు తక్కువగా ఉన్నాయి. ఈ రెండు స్థానాల్లో ఆశించిన ఫలితాలు రాకుంటే సీఎం రేవంత్‌రెడ్డికి ఒత్తడి పెరిగే అవకాశాలున్నాయి. తెలంగాణ మొత్తం తిరిగి ప్రచారం చేయాల్సి ఉన్నా...రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాకు 11 సార్లు సమయం ఇచ్చారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతలకు నాలుగు వేలకోట్లతో పాటు మరో వెయ్యి కోట్లు వివిధ సంక్షేమ పథకాల కోసం నిధులు విడదల చేశారు.అయినా ఫలితాలు తారుమామైయితే పట్ల సొంత పార్టీతో పాటు ప్రతిపక్ష నాయకుల నుంచి విమర్శలు తప్పవు. జిల్లా నుంచి సీఎం అయ్యి ఎంపీ సీట్లు గెలిపించుకోలేదనే ప్రతిపక్షాలు స్వంత పార్టీనుంచి దాడి తప్పదు.



ఫైల్ ఫొటో

సమన్వయంతో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలి : డీఆర్వో

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఈనెల 24 నుంచి జూన్ 1 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను అన్ని డిపార్ట్ మెంట్ల అధికారులు సమన్వయంతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) రవి కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఐడీఓసీ కలెక్టర్ కార్యాల యంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడి యట్ అధికారి శ్రీధర్ సుమన్ పరీక్షల వివరాలు తెలిపారు. జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 6585 మంది, రెండవ సంవత్సరం 3719 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 10,304 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ప్రథమ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు ద్వితీయ సం. పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష సమ యానికి విద్యార్థినీ, విద్యార్థులు అర గంట ముం దుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అను మతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యా ర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు.



పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని,వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్, ప్యాకెట్లు,హెల్పిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొర పాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతా వరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధి కారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్, పోలీసు శాఖ, విద్యుత్, ఆర్టీసీ, వైద్యం, మున్సిపల్ శాఖ తదితర అధికారులు కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్,అలీ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా విధులు నిర్వహించాం :ఎస్సై



ఫైల్ ఫొటో

నవతెలంగాణ- బాలానగర్

పార్లమెంట్ ఎన్నికలు నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి జిల్లా అధికారుల ఆదేశాలనుసారం బాలానగర్ జాతీయ రహదారిపై చెక్ పోస్ట్ చేసి రెండు కోట్ల ఏడులక్షల 94 వేల రూపాయల మద్యం పట్టుకున్నట్లు ఎస్సై **ఎస్ఐ తిరుపాల్** శుక్రవారం నవ తెలంగాణలతో అన్నారు. 17వేల 417 లీటర్ల వివిధ గ్రామాలలో బెల్ట్ షాపుల వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిపై వెళుతున్న ప్రయాణికుల వద్ద 37 లక్షల నగదును సీజ్ చేసి బిల్లు అనంతరం వారికి అంద జేయడం జరిగిందన్నారు.మొత్తం 65 మందిని బైండోవర్ నిర్వహించినట్లు ఎస్సై తిరుపాల్ తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంత మొత్తం పట్టుకోవడం ఇదే ప్రతివమని ఆయన తెలిపారు. జిల్లా అధికారులదేశారు సారం మేము మా సిబ్బంది విధులు నిర్వహిస్తూ చెక్‌పోస్టు ద్వారా పట్టుకోవడం జరిగిందని వివరించారు.ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా వివిధ జిల్లాలకు చేరవేస్తున్న 50 వేల కంటే ఎక్కువ ఉంటే సీజ్ చేయాలని అధికారులు తెలిపారు. ఆ విషయం దృష్టిలో పెట్టుకొని వాహనాలను తనిఖీ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.


రెండు కోట్ల ఏడు లక్షల విలువ

బాలానగర్ ఎస్ఐ తిరుపాల్

మద్యాన్ని తరలిస్తున్న లారీని పట్టుకుని స్టేషన్లో పెట్టిన పోలీసులు దీని విలువ రెండు కోట్ల ఏడు లక్షల విలువ ఉంటుందని తెలిపారు.

బీజేపీ సోషల్ మీడియా కు ప్రజలు ఓటుతో సమాధానం

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్


బీజేపీ ప్రభుత్వం నాయ కులు ప్రజలకు చేసింది ఏమీ లేక సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతూ ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు చేసిన కుట్రను ప్రజలు ఓటుతో తగిన సమా ధానం చెప్పారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ లు ఉమ్మడి జిల్లాల్లోని పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గత పదిన్నగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ పాలన ప్రజలకు ఏమి చేయలేక ప్రజల మధ్య చీలిక తీసుకువచ్చి రాజకీయ లబ్ధి పొందేందుకు చేసిన కుట్రను ప్రజలు తిప్పి కొట్టారని తెలిపారు. ఎన్నికలకు ఒక రోజు ముందు వరకు బజారులో బీజేపీ,బీఆర్ఎస్ ఆరోపణలు చేసుకొని 13వ తేదీన ఫెవికాల్ బంధం కలిసిపోయి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓడించే కుట్ర ను ప్రజలు తిప్పి కొట్టారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పాలనకు చిమర గీతం పడి తగిన బుద్ధి చెప్పిన ఆ పార్టీ తన విధానాన్ని మార్చుకోలేదని ఆరోపించారు. టిఆర్ఎస్ అవినీతి పాలన బిజెపి అసమర్థ పాలన ప్రజలు ఈ పార్లమెంటు ఎన్నికల్లో పూర్తిగా స్వస్తి పలికారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ 13 స్థానాలు గెలుచుకుంటుందని జూన్ 9వ తేదీన రాహుల్ గాంధీ భారత ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్నారని వారు దోషం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఇప్పటికే కొన్ని అమలు చేశామని మిగతావి చేస్తున్నామని అందుకు ప్రజలు మాకు పూర్తి మద్దతు తెలిపారని తెలిపారు. కొంతమంది యువకులు సోషల్ మీడియాలో చేసిన ప్రచారం తప్ప గ్రౌండ్ లెవెల్లో బీజేపీకి అసలు ఓట్లు లేవని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, రాముల యాదవ్, మీడియా సెల్ ఇంచార్జి సీజే బెనహర్ కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంతోనే అధిక దిగుబడి

- ఈసారి రుతుపవనాలు ఆశాజనికం
- ముందస్తు విత్తనం వేయడం సరికాదు
- వర్షాదార పంటలపై దృష్టి సారించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్

ఆధునిక వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు. ఈ ఏడాది రుతుపవనాలు ఆశాజనకంగా ఉన్నాయి. అకాల వర్షాలకు దుక్కులు సిద్ధం చేసుకోవాలి తప్ప ముందస్తు విత్తనం వేయడం సరికాదు. వర్షాదార పంటలైన పత్తి, మొక్కజొన్న కందులు, జొన్న వంటి సాగులో అధిక దిగుబడులు సాధించాలని మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి బీ. వెంకటేష్ అన్నారు. ఖరీఫ్ ప్రారంభ సమయంలో ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవతులంగాణ : ఈ ఏడాది రుతుపవనాలు ఆశించిన స్థాయిలో వస్తాయా ?

జెడీఏ : గతేడాది కంటే ఈసారి రుతుపవనాలు బాగానే వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే వాతావరణం మారింది. అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 80 శాతం దక్కులు పోతం చేశారు. రబీలో వేసిన వరి కోతలు ముగిశాయి. ఇక రైతాంగం మొత్తం ఖరీఫ్‌పై దృష్టి వళ్లించారు.

నవతెలంగాణ :సాగుపై రైతులకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటి ?

జెడీఏ : వరి తప్ప జిల్లాలో సాగయ్యే పంటలన్నీ వర్షాదార పాంటలే. ముఖ్యంగా మక్క, పత్తి, కందులు వర్షాదారం మీదనే ఆధార పడి సాగు చేస్తారు. ముఖ్యంగా రైతులు ఎక్కువ మంది వట్టి దక్కులో పత్తిని సాగు చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ఏమాత్రం వర్షం వెనక ముందు అయినా... విలువైనా పత్తి విత్తనాలు మొలకెత్తవు. అందుకే దుక్కి 14 ఇంచులు తడిస్తేనే విత్తనం వేయాలి.వరి కోత తర్వాత చాలా మంది రైతులు వరి కొయ్యలను కాల్చుతున్నారు. ఇది సరికాదు. కల్చితే వాతావరణం కాలుష్యంతో పాటు భూమి సారం కోల్పోతుంది. అందుకే దక్కిలోనే నానబెట్టి దున్నితే భూమికి సారం అవడమే గాక కాలుష్యం తగ్గుతోంది. దుక్కులు దున్నితే... అందులో నుంచి బయటకు వచ్చిన పురుగులను కొంగలు, కాకులు తినేయడం



వల్ల మనకు పురుగు బాద తగ్గుతోంది.

నవతెలంగాణ: ఎరువుల వాడకంపై మీరిచ్చే సూచనలు ఏమిటి ?

జేడీఏ : ముఖ్యంగ ఎక్కువ శాతం సాంప్రదాయ ఎరువులనే వాడాలి. జీనుగను పెంచి పొలంలో దున్నితే మంచి లాబ దాయంకా ఉంటుంది. దీని వల్ల భూసారాన్ని కాపాడుకోవచ్చు. రైతులు ఎరువులను కొనుగోలు చేస్తే.. బిల్లులు అడిగి తీసుకోవాలి. పంట చేతికి వచ్చేదాక బిల్లులు దాచిపెట్టాలి. ఒకవేళ నకిలీ విత్తనాలని తేలితే బిల్లు ద్వారా ఎజెన్సీ వారిపై ఫీర్యాదు చేయవచ్చు.

నవతెలంగాణ: యాంత్రీకరణపై ప్రభుత్వ సహకారం ఏమైనా ఉంటుందా..

జేడీఏ : యాంత్రీకరణ విషయంలో ఇంకా ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదు. ముఖ్యంగా కొత్త యంత్రాలకు అనుమతులు వస్తే.... తెలియ చేస్తాం.

నవతెలంగాణ : రైతు బందు విషయంలో ప్రోగ్రేస్ ఏమిటి ?

జేడీఏ : మొన్నటి వరకు రైతు బందు పథకం ద్వారా చిన్న పెద్ద రైతులందరికీ డబ్బులు వేశాం. 202051 మందికి 2017217 కోట్ల రూపాలయను అందజేశాం. కోర్టు కేసులు, వివాస్పద భూములకే రైతు బందు పడలేదు. ఇక పంట రుణాలు రైతు బందుపై ఇంకా ఎటువంటి ఆదేశాలు రాలేదు. వచ్చిన వెంటనే రైతులకు సమాచారం ఇస్తాం.

ఎస్సై చొరువతో డబ్బు రికవరీ

నవ తెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణానికి చెందిన ఉదయ్ అనే యువకుడు ఫోన్ పే ద్వారా 5000 రూపాయలు తప్పుగా ఇతరులకు బదిలీ చేశారు. ఈ విషయాన్ని గుర్తించి ఆత్మకూరు ఎస్సై నరేందర్‌ని సంప్రదించగా వెంటనే స్పందించిన ఎస్ఐ ఫోన్ పే వ్యక్తి యొక్క మొబైల్ ఫోన్ చిరునామా ఆధారంగా మెదక్ జిల్లా నిజాంపేట మండలం పాస్టర్ ఫుడ్ సెంటర్ వ్యక్తిగా గుర్తించారు.ఈ విషయంపై నిజాంపేట ఇట్టి విషయంపై నిజాంపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐని సంప్రదించి, అట్టి ఫాస్ట్ ఫుడ్ వ్యక్తి నుండి ఆత్మకూరుకు చెందిన ఉదయ్ కు తిరిగి డబ్బులు వచ్చే విధంగా ఎస్ఐ కృషి చేశారు. అందుకు పట్టణ ప్రజలు ఎస్ఐ నరేందర్ కు అభినందనలు తెలిపారు.

దిక్కర కవితా సంపుటిని ఆవిష్కరణ

నవతెలంగాణ - వనపర్తి రూరల్



కవి వనపట్ల సుబ్బయ్య సంగిశెట్టి శ్రీనివాస్ గార్లు రచించిన మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తిదాయక కవితా సంపుటిని శుక్రవారం నాడు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గృహ ంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మహాను భావుల చరిత్ర వారు అనుసరించిన స్ఫూర్తి దాయక విధానాలు వెలుగులోకి తెస్తూ నేటి ప్రజలకు నైతిక విలువలు అందిస్తున్న వనపట్ల ,శ్రీనివాస్ గార్లు అభినందనీయులని ఆయన కొనియాడారు. నేను పుస్తక పఠనం అలవాటుగా ఉన్న వాడినని పుస్తక పటం వల్ల విజ్ఞానంతో పాటు పదిమందికి ఆదర్శంగా నిలిచే నిర్ణయాలు తీసుకోవడానికి దోహపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సమాజా విశ్లేషకులు టెలిఫోన్ బలరాం, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కుమార్ సురేందర్ ,చిట్యాల రాము ,నరసింహ, బాబు నాయక్ , నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్ కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

2024 25 విద్యా సంవత్సరానికి గాను వనపర్తి జిల్లా నందు అర్హులైన ఎస్సీ కులానికి చెందిన విద్యార్థిని విద్యార్థుల నుండి బెస్ట్ అవైలబుల్ స్కూలు నందు ఒకటో తరగతి డే స్కాలర్ మరియు ఐదో తరగతి కి రెసిడెన్షియల్ లో ప్రవేశానికై దరఖాస్తులు కోరడమైనదని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ని నుషిత తెలిపారు అర్హులైన అభ్యర్థులు జూన్ 7 వరకు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వనపర్తి జిల్లా వాసులై ఉండవలెనని మీసేవ నుండి పొందినటువంటి కులము మరియు ఆదాయము స్థానిక ధ్రువీకరణ సర్టిఫికెట్ తహసీల్దార్ జారీచేసిన దయ్ ఉండవలెనని జనన ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పొరేషన్ లేదా తహసిల్దార్ జారీ చేసినదై ఉండ వలననే ఒకటవ తరగతిలో ప్రవేశము పొందగోరు విద్యార్థులు తేదీ 1/ 6/ 2018 నుంచి 31 /5 /2019 మధ్య జన్మించి ఉండలన్నారు. దరఖాస్తు చేసుకుని వారు ఆధార్ కార్డు రేషన్ కార్డుతో పాటుగా ఫోటో జత చేయవలెనని ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు పైన తెలిపిన ధ్రువీకరణ పత్రము లతో పాటు నాలుగవ తరగతి బోనఫైడ్ జత చేయవలెనని తెలిపారు. గ్రామీణ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయము 1,50,000 ఉండవలెనని పట్టణ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికోత్సవం 2 లక్షలకు మిర్చి ఉండరాదని ఒక కుటుంబం నుండి ఒకరికి అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఈ పథకం కింద ప్రవేశం పొందిన వారి కుటుంబము దరఖాస్తు చేసుకొనుటకు అనర్హులని, గతంలో ఈ పథకానికి అర్హత పొందలేదని ఒకవేళ పొందినట్లు రుజువైనట్లయితే ప్రభుత్వం నుండి విజించు శిక్షణ స్వీకరించగలమని హామీ పత్రం జత చేయాలన్నారు. ఈ దరఖాస్తు ఫారంలకు ఇతర వివరముల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం వనపర్తి నందు సంప్రదించాలని ఆమె తెలిపారు

25న గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల యందు 2024 25 విద్యా సంవత్సరానికి గాను ఎంపీసీ బైపీసీ,సీఇసీ, ఎంఈసి హెచ్ఈసీ గ్రూపులలో మిగిలిన సీట్లకు గాను గిరిజన విద్యార్థులకు ఎక్కువ సీట్లు ఉంటాయని ఇతరులకు పరిమిత సీట్లు ఉంటాయని టి టి డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ ప్రాంతీయ సమన్వయ అధికారి కే నాగార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న బాలురకు, 25న బాలికలకు 10 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని తెలిపారు మహబూబ్నగర్ రీజియన్ నందు ఈ గురుకులాలు బాలికలు మహబూబ్‌నగర్, జడ్చర్ల ,అచ్చంపేట, కల్వకుర్తి వనపర్తి, కేటిదొడ్డి గద్వాల్ ల లో బాలుర కళాశాలలు కొండాపూర్ పెద్దమందడి మున్నూరులో ఉన్నాయని అర్హత ఆసక్తి కలవారు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలికల మహబూబ్‌నగర్ నందు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడినని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులు అయినా విద్యార్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రములతో పాటు ఒక సెట్ జిరాక్స్ 6 ఫోటోలతో హాజరుకావాలని కోరారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 8333925369, 9441161156,8333925371 సంప్రదించాలని ఆయన తెలిపారు .ఎంపీసీ బాలురకు 58, బైపిసి 62 సీఇసి 40, హెచ్ఇసీ 40, మొత్తం 213 సీట్లు కలవని తెలిపారు. బాలికలకు ఎంపీసీ 76 , బైపీసీ 40 సీఈసీ 88 , ఎం ఇ సి 35 మొత్తం 239 సీట్లు కలవని ఆయన తెలిపారు

వర్షానికి కూలిన ఇల్లు



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నించర్ల గ్రామంలో గత శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామానికి చెందిన బోయ నాగేష్ పెంకుటిల్లు కూలిపోయింది. ఉన్న ఒక పెంకుటిల్లు కూలిపోవడంతో కుటుంబికులు నిస్సహాయులుగా మిగిలారు.కావున దయవుంచి ఇట్టి పేదవారిపై దయవుంచి న్యాయం, సహాయం చేయాలని కోరారు.

మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలో కల్వరాల గ్రామంలో పదో వార్డులో తాగునీటి సమస్య తీర్చడానికి మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శుక్రవారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఉదయ్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి కురుమయ్య గ్రామస్తులతో కలిసి స్థల పరిశీలన చేశారు. తాగునీటి శాశ్వత పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట రాజయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ యువ నాయకులు కల్వరాల నరసింహ, నాయకులు అఖిల్ ఈ సమస్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాను సారం అధికారులు పర్యటించడం జరిగిందన్నారు. ట్యాంక్ నిర్మాణం త్వరలో పూర్తిచేసి తాగునీటి సమస్య పరిష్కరించుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి కనబడుటలేదు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా పానగల్ మండలం వెంగళయపల్లి గ్రామానికి చెందిన రాములు వయస్సు 50 గల వ్యక్తి హైదరాబాద్ నుంచి వనపర్తికి వస్తుండగా జడ్చర్ల బస్టాండు లో బస్సు ఆపగా కిందకి దిగి తిరిగి ఎక్కలేదని ఈనెల 11 శనివారం నుండి కనిపించడం లేదని ఇతని యొక్క మానసిక పరిస్థితి బాగా లేదని కుటుంబస్తులు తెలిపారు. ఎత్తు 5 అంగుళాలు తెల్లచొక్కా నల్ల ప్యాంటు వేసుకొని ఉన్నాడని ఆచూకీ తెలిసిన కుటుంబస్తులకు సమాచారం ఇవ్వాలని కోరారు వీరి యొక్క కుటుంబ పరిస్థితి చాలా బీద కుటుంబమని ఎవరైనా ఆచూకీ తెలిస్తే 9849181455, 7673924015, 9393814617 కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు

పాఠశాలలు పున ప్రారంభం అయ్యేలోగా సదుపాయాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

నవతెలంగాణ - వనపర్తి రూరల్



పాఠశాలలో పున ప్రారంభం అయ్యేలోగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో అమ్మ ఆదర్శ పాఠశాలల ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, ధరణి, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, వరి కొనుగోలు, సీఎంఆర్ ధాన్యం అప్పగింతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్నందులాల్ పవర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో 537 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 183 పాఠశాలలు మన ఊరు మనబడి కార్యక్రమం కింద మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా 317 పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు పనులు గుర్తించి మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన నడుస్తున్నాయని తెలిపారు .పాఠశాలలకు అవసరమైన విద్యుత్తు తాగునీరు మరుగుదొడ్లు ఇతర మరమ్మతు పనులు గుర్తించి చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పాఠశాలలు పున ప్రారంభం అయ్యేలోగా పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చేందుకుగాను ఇప్పటికే అవసరమైన మేరకు బట్టలు రావడం జరిగిందని ఇతర మెటీరియల్ తెప్పించి మహిళా సంఘాల ద్వారా గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు జిల్లాలో 42 68 1 విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించడం జరుగుతుందన్నారు. ఇందులో 22,393 మంది అమ్మా యిలు, 20288 మంది అబ్బాయిలు ఉన్నట్లు తెలిపారు. ఏకరూప దుస్తులు పాఠశాలలు ప్రారంభం నాటికి విద్యార్థులకు అందించే విధంగా కార్యాచరణ ప్రణాళికా చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. రైతుల పండించిన ధాన్యం వర్షాలకు తడిచి నష్టపోకుండా ఎప్పటికప్పుడు సేకరించిన ధాన్యాన్ని తరలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. మిల్లర్ల ద్వారా సీఎంఆర్ ధాన్యం అప్పగింతపై పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎమ్‌నాగేష్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహిళల చేయూతకు ఉపాధి

- బట్టలు కుట్టడంలో బిజీగా ఉన్న మహిళలు
- రేట్లు పెంచాలని పలువురి ఆవేదన ...

నవతెలంగాణ - మదనాపురం



మహిళలకు చేయూతను ఇచ్చేందుకు బట్టలను కుట్టడంలో ఉపాధి కల్పించడం జరిగిందని మహిళా సమాఖ్య ఏపిఎం కృష్ణవేణి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులకు విద్యార్థుల బట్టలను అధికారుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడారు. మదనాపురంలో బట్టలను కొలతలుగా కట్ చేసి వివిధ గ్రామాలలోని మహిళా సంఘాలకు పంపిణీ చేస్తున్నా మన్నారు. బట్టలను కుట్టి అధికారులకు సమర్పిస్తారని తెలియజేశారు.అన్ని గ్రామాల మహిళా సంఘాల టైలర్లకు పలు సూచనలు కల్పించి దుస్తులను చక్కగా కుట్టాలని వెల్లడించామన్నారు. ఒక్క డ్రెస్సుకు 50రూపాయలను ప్రభుత్వం నుండి అందజేస్తే... అందులో నాలుగు రూపాయలు కట్ చేసే వ్యక్తికి పోతే 46రూపాయలు మిగులుతుందని ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు వాపోతున్నారు. అధికారులు తమ కష్టాన్ని గుర్తించి టైలర్లకు చార్జీలను పెంచి ఇస్తే ఎంతో మేలుగా ఉంటుందని కోరుతున్నారు. కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య మహిళా సమాఖ్య డిపిఎం రాములు,మండల మహిళా అధ్యక్షు రాలు రేణుక, సీసీ విజయలక్ష్మి,సిబ్బంది ప్రవలిక, ఆయా గ్రామాల బుక్ కీపర్లు,మహిళా సంఘాల సభ్యురాలు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన వేడుక

- వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



విశ్వకర్మల ఆరాధ్య దైవమైనటువంటి కాలజ్ఞాని తత్వాలు జాతికి అందించిన మహనీయుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331 వ ఆరాధన వేడుకలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని పూలమాలలు సమర్పించి ఘనంగా ఆరాధించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి గొప్ప కాలజ్ఞాని అని భవిష్యత్తు గురించి లోకో కళ్యాణం కొరకు కృషి చేసిన వ్యక్తి అని జాతి కులం మతం ప్రాంతం వర్ణం వంటివి చూడ కుండా అందరూ సమానమేనని ఆయన అన్నారు ఈయన గురుమిరెడ్డి లక్ష్మమ్మ దూదేకుల సిద్ధప్ప హరిజన కుక్కనా బ్రాహ్మణ జయన్న వంటి అన్ని కులాల వారిని శిష్యులుగా తీసుకొని అందరూ సమానమేనని నిరూపించారు. ఈయన చెప్పిన విధంగానే కలియుగం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం నాగారం గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ ఆశాపాల కృష్ణ ఇటీవల మరణించగా ఆయనను పరామర్శించి ఆయనకు పార్టీ నుంచి భీమా కింద రెండు లక్షల రూపాయలను మంజూరు చేయించారు ఈ చెక్కును ఆమె భార్య నాగమ్మకు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ నరేష్ సయ్యద్ జమీల్ మోహన్ ప్రేమ్ కుమార్ కృష్ణయ్య ఆంజనేయులు ఎన్ రమేష్ జోహార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

బిజినేపల్లి: పోతూలూరి వీరబ్రహేంద్ర స్వామి 331వ అరాదన దినోత్సవం పురస్కరించుకొని విశ్వ బ్రాహ్మణులు ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని అనందగిరి గుట్టపై నిర్మాణంలో ఉన్న విశ్వకర్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం పోతులూరి వీరబ్రహేంద్ర స్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి కీర్తనలు పాడుతూ ప్రత్యేక పూజలు చేశారు. మానవ జీవనంలో కలిగే మార్పులను, ప్రపంచ తీరు తెన్నులను ముందస్తుగా తన జ్ఞానదృష్టితో తాళపత్ర గ్రంథాల్లో రాసిన గొప్ప వ్యక్తిగా వారు కీర్తించారు. కార్యక్రమంలో మండల విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు శ్రీకాంతాచారి, శంకరాచారి, ప్రభాకరా చారి, సత్యనారాయణచారి, శ్రీనివాసచారి, కృష్ణాచారి, జగదీషాచారి, సుదర్శనాచారి, కపిలవాయి శేఖర్, మల్లేష్ చారి, ప్రవీణాచారి, రామాచారి, బాలకృష్ణ, సురేషాచారి, శివాచారి, రమేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

ఈర్ల నరసింహ ఆశయాలను సాధిద్దాం: సీపీఐ

నవతెలంగాణ కందనూలు



పేద ప్రజల పక్షాన వారి హక్కులు, సమస్యల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఈర్ల నరసింహ ఆశయాలను సాధిద్దామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, వనపర్తి మండల కార్యదర్శి జే రమేష్ పిలుపునిచ్చారు. దివంగత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి ఈర్ల నరసింహ ప్రథమ వర్ధంతిని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ లో చేరి అనంతరం బిజినేపల్లి మండలం వెలుగొండ గ్రామ సర్పంచ్ గా ఎంపీటీసీగా వైస్ ఎంపీపీ గా 38 ఏళ్ళు ప్రజా ప్రతినిధిగా పనిచేశారన్నారు. సీపీఐ సామాన్య కార్యకర్త గా రాజకీయ జీవితం ప్రారంభించి మూడుసార్లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎదిగారన్నారు. వెలుగొండలో వ్యవసాయ కూలీ పెంపు కోసం, జీతగాళ్ల వేతనాల పెంపు కోసం, జిల్లాలో పేదల కు ఇళ్ల స్థలాలు ,ఇండ్లు, ప్రభుత్వ భూములు, మత్స్య కార్మికుల సంఘాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ప్రజల సమస్య ఎక్కడ ఉన్న అక్కడ ఆయన కనిపించే వారిని, దళిత, బడుగు ,బలహీన, మైనార్టీ వర్గాలకు కొండంత అండగా ఉండేవారన్నారు. ఎద్దు దాడిలో గాయపడి కాలక్రమైనా అనారోగ్యానికి గురై అసులుభాసారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి ప్రజలకు తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లటమే నిజమైన నివాళి కాగలదన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షులు పి. కళావతమ్మ వనపర్తి మండల కార్యదర్శి జే రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్, నాయకులు కొండన్న, చిన్న వెంకటేష్, విష్ణు, అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల ను తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలో మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి ఎరువుల దుకాణాలు తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ లో ఎరువుల మచ్చులు 9 తీసి మలక్పేట్ ల్యాబ్ కు పంపించడం జరిగింది. వచ్చే వర్షాకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించాలని అదేవిధంగా ఎక్కడ రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని దుకాణ యజమానులకు సూచించారు.

రంగారెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ -కల్వకుర్తి

నీటిపారుదల శాఖ ఎస్ ఈ గా పనిచేసి పదవి విరమణ పొందిన రంగారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల శాఖ సలహాదారునిగా నియమించింది. కే ఎల్ ఐ రైతు జేఏసీ చైర్మన్ బండెల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాల్వా కప్పి సన్మానం చేసిన అనంతరం పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా బండెల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అన్ని విషయాలపై అవగాహన ఉన్న రంగారెడ్డిని నీటిపారుదల సలహాదారునిగా నియమించడం మంచి పరిణామం అని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతుల పక్షాన రంగారెడ్డికి పూర్తి సహకారం అందిస్తామని ఆయన చెప్పారు. ఆయన వెంట పలువురు సీనియర్ నాయకులు ఉన్నారు.

ప్రతి ఒక్కరు ప్రాచీన కళలను ప్రోత్సహించాలి..

- మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ



సమాజంలో కనుమరుగవుతున్న ప్రాచీన కళలను, కళాకారుల బృందాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామంలో జరగ బోయే శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత నాటక ప్రదర్శనకు తన వంతు సహాయంగా 5వేల రూపాయలు ఎల్లమ్మ నాటక బృందానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ నాటక బృందం సహాయం చేసిన అనిల్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జంగయ్య, కృష్ణ, అశోక్, రమేష్, శ్రీశైలం, ఆంజనేయులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదోళ్ల కష్టాలు-డబ్బునోళ్ల ఇష్టాలు ?

దుందభినదిలో ఇసుక ఇష్టారాజ్యం

- గమ్మునున్న నేతలు పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులకు గురైతున్న సామాన్యులు



ప్రశ్నించే నోళ్లు మూగబోయాయి ఎదిరించే వాళ్ళు గమ్మునయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేతలు పట్టింపు లేదు అధికారుల పర్యవేక్షణ లేదు వెరసి అక్రమ వ్యాపారం చేసేవాళ్లకు మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా వ్యాపారం కొనసాగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని మొలగరా దుందుభి నదిలో ఇసుక లీలలు జోరందుకున్నాయి.పేదోళ్ల ఇంటి నిర్మాణానికి ఇసుక కావాలంటే సవాలక్ష కొర్రీలు అదే డబ్బునోళ్ళకైతే నిలబడి నీళ్ల తగినంత సులువుగా పర్మిషన్లు అదే వెనువెంటే బండెనుక బండిగా లారీల లైన్ల దారులు కడుతున్నాయి.సామాన్య ప్రజలకు ఇసుక అవసరం ఐతే పర్మిషన్స్ ఇవ్వని అధికారులు లారీలకు ఎలా పర్మిషన్లు ఇస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.పేదోళ్లకు ఒక న్యాయం..? బలిసినోళ్ళకు మరో న్యాయమా..? అంటూ మండిపడితున్నారు. దుందుభి నదిలో పెద్ద పెద్ద యంత్రాలతో కోట్ల అక్రమ వ్యాపారం సాగుతుందన్నారు. వాల్టా చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఇదే తరుణంలో మొలగర కాజ్వే వద్ద

శుక్రవారం ఓ ఆసక్తికరమైన సంఘటన మామిళ్లపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల పర్వతాలు కుటుంబ సభ్యులు మండుటెండలో సిమెంట్ బస్తాల్లో ఇసుకను నింపుకొని అతి కష్టం మీద ఆయాసపడుతూ ఆటోలోకి ఇసుక బస్తాలు మోసుకుంటున్నారు.వారిని వెంటనే నవతెలంగాణ పలకరించి విషయంపై ఆరా తియ్యగా ట్రాక్టర్ల ద్వారా తరలించడానికి పర్మిషన్ లేదంట అందుకే ఇలా కుటుంబ సభ్యులతో కలిసి కష్టంఐనా ఇసుకను మోసుకొని ఆటోలో తరలిస్తున్నాం అని సమాధానం ఇచ్చారు.ఓ వైపు లారీల్లో రోజుకు టన్నుల కొద్దీ ఇసుక తరలిపోతుంటే అధికారులకు ఇబ్బందులు లేవు కానీ సామాన్యుడు మండుటెండలో చెమట చిందిస్తుంటే వాళ్లకు చూడటానికి మా కష్టం చూడ ముచ్చటగా ఉందయ్యా అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు,నేతలు స్పందించి డబ్బునోళ్ళకు కొమ్ముకాయకుండ సామాన్యులకు ఆసరాగా నిలవాలని ప్రజలు కోరుతున్నారు.

దుందుభి నదిలో పర్యవేక్షించే అధికారులేరి..?

వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కిటన్నులకొద్ది అక్రమ ఇసుకను డంపులు చేసి లారీల్లో తరలిస్తుంటే కట్టడి చెయ్యాల్సిన మైనింగ్ , రెవెన్యూ శాఖ అధికారులు జాడపత్త లేరు.రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్లు తియ్యాలో అనే నిబంధనలు కూడా పాటించకుండా ఇష్టం వచ్చినట్లు తోడేస్తూ లారీల్లో ఓవర్ లోడ్ తో నియోజకవర్గ వ్యాప్తంగా తరలిస్తున్నారు.దింతో అధికార యంత్రాంగం నిరుగారి పోయిందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.



మాకు పర్మిషన్లు లేకనే ఈ కష్టం

మేము పేదోళ్లం మా ఇంటి నిర్మాణానికి మాకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలించడానికి పర్మిషన్లు లేవంట అందుకే కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో సంచుల్లో నింపుకొని కష్టంగా మోసుకున్నాం.రోజు కొన్ని కొన్ని సంచుల్లో తరలిస్తున్నాం.

మాడ్గుల పర్వతాలు మామిల్ల పల్లి

విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్



మండల పరిధిలోని బోడబండ తండ గ్రామపంచాయతీలో ముత్యాలమ్మ పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఆ గ్రామ మాజీ సర్పంచ్ సింధుజ రాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం టోర్నమెంట్‌లో విజేతలకు కొల్లాపూర్ మాజీ జడ్పీటీసీ హనుమంత్ నాయక్ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి యం.నాగేష్ టీం, ద్వితీయ బహుమతి యం. గట్టు రాముడు టీం అందుకున్నారు.

షీ-టీమ్ అవగాహన సదస్సు



నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఎస్ఆర్ మెమోరియల్ స్కూల్‌లో నిర్వహించిన షీ-టీం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గత కొన్ని రోజులుగా జిల్లాకి సంబంధించిన ఒక ప్రైవేట్ కంప్యూటర్ ఇన్స్టూట్‌లో అమ్మాయిలపై జరుగుతున్న వేధింపులకు గాను, దాదాపుగా మూడు కంప్యూటర్ ఇన్స్టూట్లకు సంబంధించిన అమ్మాయిలు, అబ్బాయిలు 200 మంది తోటి అడిషనల్ ఎస్పీ షీ-టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు పలు సూచనలు అందించారు. విద్యార్థులు తప్పనిసరిగా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. అమ్మాయిలకు భద్రతపరంగా పలు అంశాల గురించి అవగాహన కల్పించారు. మీరు ఎలాంటి వేధింపులకు గురి అవుతున్నట్టు భావించిన వెంటనే నాగర్‌కర్నూల్ జిల్లా షీ-టీం నెంబర్ 8712657676 కి కాల్ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ-టీం ఏఎస్ఐ విజయలక్ష్మి, షీ-టీం సభ్యుడు వెంకటయ్య, కంప్యూటర్ ఇన్స్టూట్లకు చెందిన ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

డివిజన్‌లో విద్యుత్ కోతలు లేవు

- నాగర్‌కర్నూల్ డివిజన్ విద్యుత్ ఏడీ ఆదిశేషు

నవతెలంగాణ - కందనూలు



నాగర్‌కర్నూల్ డివిజన్‌లో ఎక్కడ విద్యుత్ కోతలు లేవని, గాలి వానలకు లేదా పోల్స్ డ్యామేజ్ ఐనప్పుడు ఏదైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు మాత్రమే విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని డివిజన్ విద్యుత్ ఏడీ ఆదిశేషు తెలిపారు. ప్రజలకు ఎలాంటి విద్యుత్ ఆసౌకర్యం కలిగినా తమ సిబ్బంది 24 గంటలు నిరంతరం పనిచేస్తూనే ఉంటారన్నారు. వర్షం పడినప్పుడు పెద్దలు గాని చిన్న పిల్లలు గాని దయచేసి విద్యుత్ పోల్స్‌ను తాకకూడదు 11 కెవి 33 కెవి విద్యుత్ లైన్‌లు ఉన్నప్పుడు వాటి కింద ఎటువంటి వాహనాలను నిలపడం చేయరాదుని తెలిపారు. ముఖ్యంగా రైతులు వర్షం పడ్డప్పుడు బోర్ల దగ్గరికి వెళ్ళకూడదు. విద్యుత్ సమస్యలు ఉంటే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. స్వతహాగా రిపేర్లు చేయకూడదని తెలిపారు. కరెంట్ విషయంలో ఏ సమస్య తలెత్తినా కంట్రోల్ రూమ్ నెం. 9441400014 కు కాల్ చేయాలని తెలిపారు.

ఆరు పాత బైకులకు వేలం

- జిల్లా ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో బహిరంగ వేలం పాట
- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నవతెలంగాణ - కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లా ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఈ నెల 28న స్క్రాప్ అయిన 6 పాత బైకులను ఏఆర్ డీఎస్పీ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నారు. కావున ఎవరైనా బహిరంగ వేలంలో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు ముందస్తుగా వెహికిల్‌ని పరిశీలించే దిశగా ఏఆర్ డీఎస్పీని సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. ఏఆర్ డీఎస్పీ మొబైల్ నెంబర్ 8712657703 సంప్రదించాలి.

ఘనంగా 331వ ఆరాధనోత్సవం



నవతెలంగాణ-తెలకపల్లి

కాలజ్ఞాన సృష్టి కర్త కలియుగ దైవం శ్రీ విరాట్ వీర బ్రహ్మేంద్ర స్వామి 331వ ఆరాధన మహోత్సవ కార్యక్రమం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు అర్చకులు మారోజు ఉమాపతి ఆచార్యులు తెలిపారు. ఉదయం నుంచి, స్వామివారికి అభిషేకాలు, పూజలు, కుంకుమార్చన, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు సూరినేని వంశస్థుల ఆధ్వర్యంలో దేదీప్య మానంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ, అన్నప్రసాద వితరణ చేశారు.

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు ఇండియా కూటమీదే..!

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



కందనూలు : దేశ వ్యాప్తంగా జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమీ విజయం సాధిస్తుందని, ఎన్డీయే కూటమీకి ఓటమి ఖాయమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రాయిబరేలి నుంచి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. యువనేత రాహుల్ గాంధే దేశ ప్రధాని అవుతారని రాయబరిలో ప్రచారం చేస్తున్న తమకు స్థానికులు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఇప్పటికే బ్యాంకుల, విమానాశ్రయాలను, విద్యా వ్యవస్థలను ప్రైవేట్ పరం చేశారని, రేపు అధికారంలోకి వస్తే అంతా ప్రైవేటు పరం అవుతుందన్నారు. అదే విధంగా రైతాంగ వ్యవసాయ రుణాలు ఇవ్వకుండా గాలికి వదిలేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో విప్లవాత్మకంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని దేశ ప్రజలు విశ్వసిస్తు న్నారన్నారు. అంతే కాకుండా ఈదేశ ప్రజల మనోభావాలకు, ఆ కాంక్షలకు అను కూలంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి భారీ మెజారిటీతో గెలుపొందుతారని, అదే ఉత్సాహంతో రాహుల్ గాంధీ గెలుపు కోసం రాయిబరేలి వచ్చామన్నారు. ప్రచారంలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్యలు పాల్గొన్నారు.

క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నర్సులకు సన్మానం

నవతెలంగాణ - అచ్చంపేట



నర్సుల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సులకు అచ్చంపేట క్లాస్మేట క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెద్ది మురళి పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకు వైద్యం అందించడంలో ఎంతో శ్రమిస్తున్నారని, ఆరోగ్య భవిష్యత్తుకు తోడ్పాటు కల్పిస్తున్నారన్నారు. నర్సులు ఆపదలో ఆస్పత్రికి వచ్చే వారిని హక్కున చేర్చుకొని వారికి సరియైన వైద్యం అందించి వారిని సంతోషంగా ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయ్యేవరకు నర్సులు అందించే సేవలను కొనియాడారు. అనంతరం నర్సులను వైద్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర ప్రతినిధులు బంధం పరమేశ్వర ప్రసాద్, కటకం వెంకట్‌రాజ్, అచ్చంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సాయి ప్రసాద్, కోశాధికారి కొత్ర రమేష్, గోపాల్ నాయక్, పోల సాయిరాం, వైద్యులు డాక్టర్ తరుణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండ్ సువర్ణ, మాణిక్యమ్మ, అమీనా బేగం, శ్వేత, చందన, సౌమ్య పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో గెలుపెవరిదో..?

- విజయంపై ఎవరి ధీమా వారిదే..!
- మాదిగ సామాజిక వర్గం ఓట్లు ప్రవీణ్ కుమార్ కేనా..?
- మందకృష్ణ ప్రచారం చేసిన పట్టించుకోలే
- అంతు చిక్కని ఓటర్ నాడీ, అయోమయంలో నేతలు

నవతెలంగాణ - కల్వకుర్తి



రాష్ట్రంలో అందరి దృష్టిని ఆకర్షించిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో గెలుపు ఎవరిది..? అనే చర్చ జోరుగా సాగుతుంది. ఇక్కడి నుంచి ఐపీఎస్ మాజీ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయడంతో అందరి దృష్టి ఈ నియోజకవర్గంపై పడింది. నియోజకవర్గానికి చెందిన ఓటర్ నాడి అంతుచిక్కకపోవడంతో నాయకులు లెక్కల మీద లెక్కలు వేస్తూ అయోమయంలో పడ్డారు. ఈ ఎన్నికల్లో మేమే గెలుస్తామంటూ పైకి బహిరంగ ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఏం జరుగుతుందో అనే ఆందోళన అన్ని పార్టీల నాయకుల మదిలో నెలకొన్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మెజార్టీ ఓట్లు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు పడ్డట్లు ప్రచారం సాగుతుంది. బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌కు ఓటు వేయాలని మంద కృష్ణ మాదిగ నియోజకవర్గంలో పలుమార్లు పర్యటించినప్పటికీ బీజేపీ అభ్యర్థికి ఆశించిన స్థాయిలో ఓట్లు పడలేదని ప్రచారం సాగుతుంది. 2019 పార్లమెంటు ఎన్నికలలో 62.33శాతం పోలింగ్ నమోదు కాగా ఈసారి 69.01 శాతం పోలింగ్ నమోదయింది. దాదాపు 6శాతం పోలింగ్ పెరగడంతో పెరిగిన ఓట్లు ఎవరికి లాభం చేస్తాయి అనే చర్చ సాగుతుంది. పార్లమెంట్ నియోజకవర్గం లో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా అందులో ఒకటి రెండు నియోజకవర్గాలలో మాత్రమే బీజేపీకి ఆశించిన స్థాయిలో ఓట్లు పడ్డట్లు సమాచారం. ఇటీవల







జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గలలో మొత్తం లక్ష పై చిలుకు ఓట్లు మాత్రమే పడ్డాయి. అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, వనపర్తి నియోజకవర్గలలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి మెజార్టీ ఓట్లు పడ్డట్లు ప్రచారం సాగుతుంది.

-విజయంపై కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి ధీమా..

-పార్లమెంటు నియోజకవర్గంలో పోలైన ఓట్లు

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మల్లు రవి విజయంపై ధీమాతో ఉన్నారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా అందులో ఐదు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. అప్పుడు వారికి వచ్చిన మెజార్టీ కంటే అదనంగా మెజార్టీ వచ్చే అవకాశం ఉందని మల్లు రవి చెబుతున్నారు. నియోజకవర్గాల వారీగా ఓటింగ్ వివరాలు తదితరు అంశాలను ఆయన సమీక్ష చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలో మొత్తం 2057 పోలింగ్ కేంద్రాలు ఉండగా మొత్తం ఓట్లు 17,38,254 ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికలలో 12,07,469 ఓట్లు పోలయ్యాయి. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పోలైన ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వనపర్తి నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,73,863 ఓట్లు ఉండగా అందులో 1,82,552 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 66.66శాతం పోలింగ్ నమోదయింది. గద్వాల నియోజకవర్గంలో 303 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,56,637 ఓట్ల గాను 1,92,300 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 74.93శాతం పోలింగ్ నమోదయింది. అలంపూర్ నియోజకవర్గంలో 291 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,40,063 ఉండగా అందులో 1,77, 780 పోలయ్యాయి. ఇక్కడ 74.93% పోలింగ్ నమోదు అయింది. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 264 పోలింగ్ బూతులు ఉండగా అందులో 2,36,094 ఓట్లు ఉన్నాయి. అందులో 1,60,394 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 67.94శాతం పోలింగ్ నమోదయింది. అచ్చంపేట నియోజవర్గంలో 339 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 2, 47,729 ఓట్లు ఉన్నాయి. అందులో 1, 61,301 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 65.11శాతం పోలింగ్ నమోదయింది. కల్వకుర్తి నియోజకవర్గంలో 271 పోలింగ్ కేంద్రాలు ఉండగా. 2,44,405 ఓట్లు ఉన్నాయి. 1,77,226 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 75.51 శాతం పోలింగ్ నమోదయింది. కొల్లాపూర్ నియోజకవర్గంలో 282 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2, 39, 463 ఓట్లు ఉన్నాయి. అందులో 1,55,917 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 65.11శాతం పోలింగ్ నమోదయింది.

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి హర్షణీయం

నవతెలంగాణ - కందనూలు

గత సంవత్సర కాలంగా వివిధ కోర్టు వివాదాల కారణంగా ఆగిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ వివాదాలు సమసిపోయినందున త్వరలోనే పూర్తి చేస్తామని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ప్రకటించడం పట్ల టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా కమిటీ పక్షాన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ ప్రకటన విడుదల చేస్తూ గత ఎనిమిదేళ్ళుగా పదోన్నతులు లేకుండా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిన పరిస్థితుల్లో టీఎస్ యూటీఎఫ్, యూఎస్పీసీ పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం గత సంవత్సరం పదోన్నతులు బదిలీల ప్రక్రియ చేపట్టగా కొందరు ఉపాధ్యాయులు హైకోర్టునాశ్రయించగా ఆగిపోయింది.

అయితే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారాన్ని కోర్టుకు అందేలా కృషి చేస్తూ, విద్యాశాఖ ఉన్నతాధికారులకు ప్రాతినిధ్యాలు చేసే క్రమం లో గురువారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని యూఎస్పీసీ పక్షాన కలిశారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంకి వెంటనే ప్రక్రియ ప్రారంభించాలని తగు సూచనలు చేయడంతో వారు ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల ప్రక్రియను ఎన్నికల కమీషన్ అనుమతి తీసుకుని జూన్ లోగా పూర్తి చేస్తామని ప్రకటించడంతో ఉపాధ్యాయ



లోకం హర్షం వ్యక్తం చేసింది.

ఈ ప్రహసనంలో పూర్తి బాధ్యత తీసుకుని కృషి చేసిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవిలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కొర్ర శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి జిల్లా కోశాధి కారి జె.బాల్‌రాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

దాడి కేసులో ఆరుగురికి జైలు శిక్ష

- రెండు వేలు జరిమానా
- కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి

నవతెలంగాణ - కల్వకుర్తి

కల్వకుర్తి మండలంలోని ఎంగంపల్లి గ్రామంలో ఓ వ్యక్తిపై దాడి చేసిన కేసులో ఆరుగురికి కల్వకుర్తి న్యాయస్థానం రెండేళ్ల జైలు శిక్ష, రెండు వేల జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. 2020 సంవత్సరంలో గ్రామానికి చెందిన వంశీ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన పర్వత్ రెడ్డి, జంగారెడ్డి, వెంకట్ రెడ్డి, సుల్తాన్, మాధవరెడ్డి, సందీప్ రెడ్డి అనే వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అప్పటి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనపై విచారణ జరిపిన న్యాయస్థానం దాడికి పాల్పడిన వ్యక్తులకు రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రెండు వేల జరిమానా విధించాలని తెలిపారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ ప్రవేశ ప్రకటన

నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలో ప్రవేశాల కొరకు పదో తరగతి, 8వ తరగతి ఉత్తీర్ణులైన 14ఏళ్ల పైబడిన వారు దరఖాస్తు చేసుకొనుట కొరకు జూన్ 10 వరకు ఆన్‌లైన్ ద్వారా **https://iti telangana.gov. in** లో రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేస్తూ పోవాల్సిందిగా జిల్లా కన్వీనర్ పీఎస్ లక్ష్మణస్వామి తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు మొబైల్ ఫోన్ నెంబరు ఈ మెయిల్ ఐడి, ఎస్-ఎస్‌సి ధ్రువ పత్రం నాలుగో తరగతి నుండి పదో తరగతి వరకు బోనఫైడ్ రెసిడెన్షియల్ సర్టిఫికెట్ కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ముఖ్య గమనిక : ఆన్‌లైన్ దరఖాస్తు చేసే ముందు ఎస్ఎస్సీ ధ్రువపత్రంలోని పేరు పుట్టిన తేదీ వివరాలు ఆధార్ కార్డు నందు ఉన్న పేరు, పుట్టిన తేదీ ఒకే విధంగా ఉండాలని కోరారు.

బెస్ట్ అవైలబుల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - కందనూరు

2024-25 విద్యా సంవత్సరానికై ఎస్సీ విద్యార్థులు మే 31, 2024 నాటికి ఐదేళ్లు నిండి ఆరేళ్లలోపు వయసు గల ఆసక్తి ఉన్న ఎస్సీ విద్యార్థుల బెస్ట్ అవలేబుల్ స్కూల్స్ డేలో స్కాలర్స్ ఒకటవ తరగతి నందు ప్రవేశ మూలాకై, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్‌లో ఐదవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులను ఈ క్రింద చూపబడిన ధ్రువపత్రాలతో మే 18, 2024 నుండి జూన్ 7, 2024 సాయంత్రం 5గంటల లోపుగా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నూతన సమీకృత కలెక్టరేట్ భవనం నాగర్‌కర్నూల్ నందు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొను విద్యార్థులు నాగర్‌కర్నూల్ జిల్లా వాసులై ఉండవలెను. మీసేవ నుండి పొందిన కులం, ఆదాయంతో పాటుగా స్థానిక, జనన ధ్రువకరణ ధ్రువపత్రాలు ఆధార్ కార్డుతో పాటు ఫోటో జతచేయవలెను. ఐదవ తరగతిలో ప్రవేశం పొందు కోరువారు నాలుగవ తరగతి పాఠశాల బోనఫైడ్ జత చేయవలెను. ముఖ్య గమనిక.. గ్రామీణ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం లక్షా 50వేలు, పట్టణ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రెండు లక్షలు గలవారు అర్హులు, ఒక కుటుంబం నుండి ఒకరికి అవకాశం కలదు గతంలో ఈ పథకం కింద ప్రవేశం పొందిన వారు అనర్హులు. గతంలో ఈ పథకం నందు ప్రవేశం పొందలేని ఒకవేళ ప్రవేశం పొందినట్లు రుజువు అయినచో ప్రభుత్వం విధించే శిక్షను స్వీకరించగలమని హామీ పత్రం జతపరచవలెను. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 6303964467 లో సంప్రదించాలని తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో పనులను త్వరగా పూర్తిచేయాలి

- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ - కందనూలు

హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి శుక్రవారం రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ ఉదయ్‌కుమార్, అధికారులతో మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలన్నారు. జిల్లాలోని 778 ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డు, మైనర్ మరమ్మత్తులు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడొద్దని సూచించారు. నాణ్యమైన మరుగుదొడ్లు, టాయిలెట్స్‌లలో మంచి టైల్స్, రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. పాఠశాలల్లో మున్సిపల్ నల్లా లేనిచోట హెచ్ఎండబ్ల్యూఎస్ వారితో మాట్లాడి పైప్‌లైన్ ద్వారా పిల్లలకు మంచి తాగునీరు అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు.

పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్ తదితర రిపేర్ చేయించుకోవాలన్నారు. పాఠశాలల్లో ఉన్న టాయిలెట్స్‌కు, లేనిచోట కొత్తవి నిర్మాణం చేపట్టాలన్నారు. పాఠశాలల్లో తాగునీటి సమస్య రాకుండా పాత వాటికి రిపేర్ చేయించాలని స్టీల్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని, పనులన్నీ నాణ్యత





ప్రమాణాలతో చేపట్టాల న్నారు. పాఠశాలల్లో పనులు చేపట్టకముందు, పనులు చేపట్టిన తర్వాత వాటి ఫోటోలను తీయాలన్నారు.

గ్రామస్థాయి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల తోడ్పాటుతో పనులు పూర్తి చేయాలని, పాఠశాలల్లో అన్ని వసతులతో రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు స్వాగతం పలుకాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు డ్రెస్సుల కుట్టు పనులు స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని, ఏ సంఘంలోనైనా కెపాసిటీకి తగిన పనులు చేయలేకపోతే ఇతర సంఘాలకు అప్పగించాలని, సకాలంలో డ్రెస్సులు కుట్టేలా క్షేత్రస్థాయిలో ఏపిఎంలు పర్యవేక్షించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్‌లలో చేస్తామన్నారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటి ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలన్నారు.

ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖా స్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితులలో నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించామని, చివరి దశలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతి అంశాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా తలసాని అనిల్ రెడ్డి

- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నివేళలా అండగా నిలబడతారని ఊరుకొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార జంగయ్య, జడ్చర్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్యలు అన్నారు. శుక్రవారం ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన పానాది చంద్రయ్య(50) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకొని.. పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి సేవ చేయడానికి ఎంతగానో కృషి చేస్తున్న పేదల పెన్నిధి, ఆపద్బాంధవుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతి రెడ్డి రూ.2వేలు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మారుపాకుల రాఘవేందర్ గౌడ్ రూ.2వేలు, ముచ్చర్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి వెయ్యి రూపాయలు మొత్తం రూ.10వేల బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ముచ్చర్ల ధర్మేందర్ రెడ్డి, నీరటీ ఆంజనేయులు, నాయకులు గుండాల చెన్నయ్య, దార రమేష్, బాల్ జంగయ్య, దన్నడి వెంకటేష్, దారా ఆంజనేయులు, కొండం విష్ణు, దార ప్రవీణ్, పానాది జంగయ్య, మహేష్, శివ పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ విద్యాబోధన

- ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్



నవతెలంగాణ - బిజినేపల్లి

ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో నిష్ణాతులైన అధ్యాపకులచే ఉత్తమ విద్యాబోధన విద్యార్థులకు అందుతుందని పాలెం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్ అన్నారు. మండలంలోని మంగనూర్, బిజినేపల్లి, లట్టుపల్లి, నంది వడ్డెమాన్ గ్రామాల్లోని పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాలెంలో సువిశాలమైన ప్రాంగణంలో అన్ని వసతులతో, ప్రయోగశాల కలిగి ఉన్న ఏకైక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరితే ఉచితంగా ఉత్తమ విద్యా అందిస్తామన్నారు. ప్రభుత్వం కల్పించిన అన్ని రకాల సేవలు అందించడంతో పాటు విద్యార్థులపై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోధన సాగిస్తారన్నారు. అందుకు నిదర్శనమే ఈ ఏడాది విద్యార్థుల ఉత్తీర్ణత అని పేర్కొన్నారు. ఆయన వెంట అధ్యాపకులు మదన్ మోహన్ రెడ్డి, సుప్రజాత, నరసింహ, గోపి, గౌస్, రామకృష్ణ, పద్మజ, వినోద్, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

ఎస్సీలకు బెస్ట్ అవెలబుల్ స్కూల్లో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - నారాయణపేటటౌన్

2024 - 25 సంవత్సరంకు గాను జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో 1వ తరగతి డే స్కాలర్, 5వ తరగతి విద్యార్థినీ, విద్యార్థుల నుంచి రెసిడెన్షియల్లో దరఖాస్తులు కోరుతున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని హెచ్.కన్యాకుమారి శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. విద్యార్థులు నారాయణపేట జిల్లాకు చెందిన వారై ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలవారికి రు.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలకు మించని వారై ఉండాలని తెలిపారు. దరఖాస్తు ఫారములు తేదీ 18 మే 2024 నుంచి 7 జూన్ 2024 వరకు జిల్లా షెడ్యూల్డ్ కులం అభివృద్ధి అధికారి కార్యాలయం నారాయణపేటలో సమర్పించాలని కోరారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కులం, ఆదాయం, స్థానిక రెసిడెన్స్ తదితర ధ్రువపత్రాలె మీసేవ నుంచి పొందినవి పుట్టిన తేదీ సర్టిఫికెట్ 1 జూన్ 2018 నుంచి 31 మే 2019 ల మధ్య జన్మించిన వారే ఉండాలని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా షెడ్యూల్ అభివృద్ధి అధికారి కార్యాలయం నారాయణపేటలో సంప్రదించాలని కోరారు.

పైప్‌లైన్ లీకేజీ.. వృథాగా నీరు

- పట్టించుకోని గ్రామాధికారులు

నవతెలంగాణ - మరికల్



మరికల్ మండలంలోని జిన్నారంలో ఎస్సీ వాడలో ఏడవ వార్డులో లీకేజీ కావడంతో నీరు వృథాగా పోతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ అధికారి, ప్రత్యేక అధికారి మాత్రం పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజుల నుంచి లీకేజ్ అవుతుం డడంతో నీరు వృథాతో పాటు, నీరు కలుషితమవుతు న్నాయని పేర్కొంటున్నారు. వెంటనే గ్రామ పంచా యతీ అధికారి, ప్రత్యేక అధికారి తగు చర్యలు తీసుకుని లీకేజీని సరి చేయాలని కాలనీ ప్రజలు కోరు తున్నారు. లేనిచో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

నేడు పేటలో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - నారాయణపేటటౌన్

నారాయణపేట పట్టణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం1 గంటల వరకు 11 కె.వి ఫీడర్ మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహమ్మద్ రఫీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదగిరి రోడ్ ఫీడర్ కింద సత్యనారాయణ టెంపుల్ రోడ్ సత్యనారాయణ టెంపుల్ ఏరియా పగిడిమర్రి రోడ్ డంపింగ్ యార్డ్ యాద్గిరి రోడ్ ప్రతిభ కాలేజ్ వెనక భాగం శాతవాహన కాలనీ ఎస్సీ కాలనీ పళ్ళ హనుమాన్ టెంపుల్ ఏరియా గురుకుల స్కూల్ రోడ్ ఎక్లాస్ పూర్ రోడ్ యాద్గిర్ రోడ్ ఇండస్ట్రియల్ ఏరియా తదితర ప్రాంతాలలో అంతరాయం ఉంటుందని కావున విద్యుత్ వినియోగ దారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ మహమ్మద్ రఫీ కోరారు.

రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

- జిల్లా వ్యవసాయ అధికారి ఎం జాన్ సుధాకర్



నవతెలంగాణ - మరికల్

రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం జాన్ సుధాకర్ అన్నారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో రైతు వేదిక ఆవరణలో జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మరికల్ మండలంలోని ఎరువులు, విత్తనాల డీలర్లకు రాబోయే వానాకాలం సీజన్ పై సమావేశం నిర్వహించారు. జిల్లా అధికారి ఎం జాన్ సధాకర్ మాట్లాడుతూ ప్రతి డీలర్ నిర్ణీత ఫార్మాట్లో ఉన్న బిల్లును మాత్రమే రైతులకు ఇవ్వాలని అన్నారు. బిజీ-3 పత్తి విత్తనాలను అమ్మకూడదని సూచించారు. ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. డీలర్ల వద్దకు విత్తనాలు వచ్చిన వెంటనే వాటి మొలక శాతాన్ని స్వయంగా వారే పరీక్షించి మొలక శాతం తెలుసుకోవచ్చని తెలిపారు.పై ఆదేశాలను ఖచ్చితంగా ప్రతి డీలర్ పాటించి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ వానాకాలంలో ఎరువులు , విత్తనాల సరఫరా సాఫీగా జరిగేటట్టు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏవో శివకుమార్, డీలర్లు ఆనంద్ కుమార్, శరత్ కుమార్, మండల పరిధిలోని వివిధ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు మ్యారేజ్, ప్రసుతి కనుకల అందచేత



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పెద్దపొర్ల గ్రామానికి చెందిన కార్మికురాలు శివలింగమ్మ , సావిత్రమ్మ మణెమ్మలకు కార్మిక శాఖ నుంచి మంజూరైన మ్యారేజ్ , డెలివరీ కానుకగా ఒక్కొక్కరికీ రూ.30 వేలను భవన కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, మేస్త్రి సంగం గ్రామ అధ్యక్షులు కోళ్ల కృష్ణయ్య , కురువ లింగప్ప , పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌లు శుక్రవారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ. 30 వేలు సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వం కార్మికుల బాధలను గుర్తించి పెరిగిన ధరలకు అను గుణంగా నిత్యావసర సరుకులు, ఆసుపత్రి ఖర్చులు తదితర సమస్యలను గుర్తించి ప్రభుత్వం ఒక్కో కార్మికుడికి లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాల చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు ఉట్కూర్ బాలకృష్ణప్ప, వన్నప్ప, జట్రం ఎంకప్ప తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని నర్సరీని, సిగ్రిగేషన్ షేడ్‌ను జిల్లా ఆదనపు కలెక్టర్ మాయంక్ మిత్తల్ తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగే పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజగౌడ్, వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి తోపాటు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం

- జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహ రావు



నవ తెలంగాణ - నారాయణపేటటౌన్

దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం అని జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహ రావు పేర్కొన్నారు. శుక్రవారం స్త్రీ, శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో దివ్యాంగుల కన్సల్టెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహ రావు హాజరై మాట్లాడుతూ దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష హర్ష ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లాలోని దివ్యాంగులు నలుగురు లేదా ఐదుగురు దివ్యాంగులు గ్రూపుగా ఏర్పడి వ్యాపారం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు తమ సమస్యలపై చర్చించారు. ప్రజావాణిలో ప్రతి నెలలో ప్రత్యేకంగా దివ్యాంగుల కోసం ఒక రోజు కేటాయించాలని కోరారు. టీ ఎస్ ఆర్ టీసీ బస్సులలో ప్రయాణించడానికి తమకు కేటాయించిన సీట్లలో తమనే కూర్చునే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం దివ్యాంగుల హక్కుల చట్టం 2016 బుక్కును ఎస్పీ యోగేష్ గౌతమ్ కు సమర్పించారు. ఈ విషయంపై ఎస్పీ స్పందించి ప్రతి పోలీస్ స్టేషన్‌కు దివ్యాంగుల సర్క్యులర్ పంపిస్తామని హామీ ఇచ్చారు. ఎల్లవేళలా దివ్యాంగులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహ రావు, క్షేత్రస్థాయి అధికారి యూ. సాయి, వికలాంగుల సంఘం నాయకులు కాశప్ప, అజీజ్ ఖాన్, శ్రీనివాస్, రాధమ్మ, చంద్రశేఖర్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు : ఏఎస్ఐ శ్రీదేవి

నవ తెలంగాణ - నారాయణపేటటౌన్

అమ్మాయిలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ శ్రీదేవి హెచ్చరించారు. శుక్రవారం ఎస్పీ ఏగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షీ టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు షీ టీం విధుల పై, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ ఎవరైన పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన అమ్మాయిలతో ఫోటోలు దిగి మోసం చేసిన, ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన, బ్లాక్ మెయిల్ చేసిన, ఇబ్బందులకు గురి చేసిన వారి వెంటపడిన, వేధిస్తే వెంటనే షీ టీం పోలీస్‌ల నెంబర్ 8712670398 కాల్ చేయాలని, మీ పేరు , వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. అలా ంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు. ఆకతాయిలు ఎవరైన ఇబ్బందులకు గురి



చేస్తే జిల్లా షీ టీం కు ఫిర్యాదు చేయాలని కోరారు. అలాగే ఎవరైన సైబర్ మోసాలకు గురై బాధితులు డబ్బు రూపకంగా నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కాల్ చేయాలని, ఇరుగుపొరుగు వారికి మిత్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో మైనర్ అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయాలని చూసిన ఎక్కడైన జరిగినచో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేయాలని 100 కి కాల్ చేయాలని సూచించారు. విద్యార్థినులు, అమ్మాయిల జోలికి వెళ్లి పొరపాటున చిన్నకేసు నమోదైన ప్రభుత్వ ఉద్యోగాలు రావని సూచించారు. ఇలా ంటి చర్యలకు పాల్పడినచో చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజు, సమీన,విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతో పాటు కళల్లో రాణించాలి

- సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి



వేసవి సెలవులు వృథా చేయకుండా చిన్నారులు చదువుతో పాటు కళల్లో రాణించాలని బాలకేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బాలకేంద్రంలో చిన్నారులకు కీ.శే. అన్నూర్ బస్వరాజ్ జ్ఞాపకార్థం తనయుడు సతీష్ అశ్విని ఆధ్వర్యంలో నోట్ బుక్స్ స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకేంద్రంలో సాయంత్రం 5 గం. నుం 7 గం. వరకు తమకు నచ్చిన సాంప్రదాయ కళలు నేర్చుకోవాలనీ గాయకుడు అన్నూర్ రఘు నాథ్ గుప్త అన్నారు. మేము బాల కేంద్రంలో కళలు నేర్చుకున్నామని, విద్యా ర్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలిక్కి తీసేందుకు ప్రభుత్వం బాలకేంద్రాలను స్థాపించిందని అన్నారు. ఈఅవకాశాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను బాలకేంద్రానికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలోసంగ నర్సిం హులు, లక్ష్మన్, వసంత్, రామకృష్ణ కళ్యాణి, జ్ఞాన మృత తదితరులు పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని.. సద్వినియోగం చేసుకోండి

- నారాయణపేట జిల్లా సెక్రటరీ శ్రీనివాసులు, పీడీ నర్సిములు

నవతెలంగాణ - నారాయణపేటటౌన్

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రీడారంగంలో రాణించాలని నారాయణపేట జిల్లా సెక్రటరీ శ్రీనివాసులు, జిల్లా పీడీ నర్సిములు, క్రీడల కోచ్ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ జెడ్పీహెచ్‌ఎస్‌లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిబిరాన్ని గత 15 రోజుల నుంచి ఉదయం, సాయంత్రము వాలీ బాల్ క్రీడలపై క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని అన్నారు. దీంతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు పూజా కార్యక్రమం నిర్వహించి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేసవి శిక్షణ శిబిరాల ఇన్చార్జ్ సాయినాథ్, పాఠశాల సిబ్బంది వెంకటేష్, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బీరప్ప బండారోత్సవాలు



మక్తల్ : మండలంలోని లింగంపల్లి గ్రామ మాదాసి కురువ సోదరుల ఆరాధ్య దైవం అయిన బీరప్ప బండారోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ.బీ.కొండయ్య, బీజేపీ సీనియర్ నాయకులు భూత్పూర్ హనుమంతు , కల్లూరు నాగప్ప , సత్య శీను , తాయప్ప , రాజాగౌడ్, నరసింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత : ఏఎస్ఐ

మక్తల్ : మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భూత్పూర్ గ్రామానికి చెందిన బోయ రాము ఇంట్లో 40.780 కిలోల నకిలీ పత్తి విత్తనాలు వాటి విలువ దాదాపు రూ. 40,000లు ఉంటుందని, బోయ అంజప్ప ఇంట్లో 16.880 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు ఏఎస్ఐ ఎల్లయ్య తెలిపారు. వాటి విలువ 16,000/- రూ. ఉంటు ందని పేర్కొన్నారు.పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఏఎస్ఐ ఎల్లయ్య మాట్లాడుతూ... నకిలీ పత్తి విత్తనాలను అక్ర మంగా నిల్వఉంచి రైతులకు అమ్ముతున్నందున బోయరాము, బోయ అంజప్పల పై వ్యవసాయ అధికారి బీ. మిథున్ చక్రవర్తి పంచ నామ అనం తరం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



అమ్మవారి విగ్రహాలు.. అందజేత



మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో వాసవీ మాత అమ్మవారి జయంతి సందర్భంగా మక్తల్ మండలం కల్వాల గ్రామ ఆర్యవైశ్యులు అడిగిన వెంటనే నారాయణపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి కల్వాల గ్రామంలో ఆర్యవైశ్యులకు వాసవీ మాత విగ్రహాలు, కుంకుమార్చనకు ప్లేట్లు, లలిత, విష్ణు సహస్ర నామాల పుస్తకాలను అందజేశారు.జిల్లాలో ఆర్యవైశ్యులకు ఎలాంటి సహాయం చేయాలన్న తనదృష్టికి తీసుకువస్తే తోచిన సహయం చేస్తానని మీరాబాయి తెలిపారు, కల్వల గ్రామం ఆర్యవైశ్య పెద్దలు మాట్లాడుతూ... మాకు అడిగిన వెంబడే సహాయం చేసిన కొత్త మీరాభాయికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబ సభ్యులను .. పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ధరూర్ : ధరూర్ మండలంలోని చిన్నపాడు గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజనేయులు భార్య చిన్నపాడు సర్పంచ్ మృతి చెందారు. దీంతో కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబం సభ్యులను పరామర్శించి పార్థీవదేహానికి నివాళులర్పించారు. అలాగే కొండాపురం గ్రామం తిమ్మరెడ్డి పార్థీదేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పద్మ వెంకట్ రెడ్డి, గట్టు తిమ్మప్ప, మధుసూదన్ బాబు, కాన్సిలర్ కోటేశ్, డీఆర్ శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్, కాన్సిలర్ ఏళ్లప్ప, పేదొడ్డి రామకృష్ణా, కొండపల్లి ఈశ్వర, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ తిరుమలేశ్, జాంచెడు రాముడు, బీఆర్ ఇమ్మానుయేల్, మల్లెందొడ్డి మద్దిలేటి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



లక్ష మెజారిటీతో గెలవబోతున్న.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవ తెలంగాణ - కొల్లాపూర్

ఈ నెల 13వ తేదీన జరిగిన ఎలక్షన్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష మెజారిటీతో గెలవబోతున్నారని, బీ ఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎలక్షన్స్ లో ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు విఫలమైనందుకు ఆ హామీలు అమలుకు నోచుకోలేదని, అమలు కాని పథకాలే బీఆర్ఎస్ పార్టీకి ప్లస్ పాయింట్ అయిందని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకున్నారని పేర్కొన్నారు. ఖచ్చితంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ గడ్డపై భారత రాష్ట్ర సమితి జెండా ఎగరవేయడం ఖాయం అని, కేసీఆర్‌కి బహుమతిగా ఇస్తామని ఈ సందర్భంగా దీమా వ్యక్తం చేశారు. ఆర్ఎస్పీ చేసిన సేవలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు గురుకుల పాఠశాలలో ఎంతో మందిని చేర్పించి వారిని డాక్టర్లుగా, లాయర్లుగా, ఇంజినీర్లుగా, పైలెట్లుగా చూడాలని ఒక దృఢ సంకల్పంతో వాళ్లను ఆ రకంగా తయారు చేసిన ఏకైక వ్యక్తి అని, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని పేర్కొన్నారు.

చెరువును తలపిస్తున్న వర్షపు నీరు

• ఇబ్బందుల్లో ప్రయాణికులు - పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌక్ నుంచి కర్నూల్ రోడ్డుపై వర్షపు నీరు చేరి చెరువును తలపిస్తోంది. గతంలో ఇక్కడ నీళ్లు ఆగిన మున్సిపాలిటీ వారు పట్టించుకోలేదని స్థానికులు వాపోయారు. వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా నిలువచేసే సదుపాయం ఉన్న పట్టించుకో వడం లేదని పేర్కొంటున్నారు. రోడ్డుపై నీరు నిలువ ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయ మార్గం కనుగొని వర్షపు నీరు రోడ్డుపై నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

జూరాలకు చేరిన నీరు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల తాగునీటి అవసరాల కోసం కర్ణాటక ప్రభుత్వం నారాయణపూర్ డ్యామ్ నుంచి విడుదల చేసిన నీళ్లు గురువారం జూరాల డ్యామ్‌కు చేరాయి. మూడు రోజుల కిందట తెలంగాణ ప్రభు త్వం వినతి మేరకు.. కర్ణాటక 1.09 టీఎంసీల నీటి విడుదలకు సుముఖత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే నారాయణపూర్ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయగా గురువారం జూరాల ప్రాజెక్టుకు 2,451 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. అంతే కాకుండా అక్కడక్కడ కురుస్తున్న వర్షాలకు వర్షం నీరు కూడా తోడు కావడంతో జూరాలకు అధిక మొత్తంలో నీరు వచ్చి చేరుతోంది. కర్ణాటక నీళ్లు జూరాల ప్రాజెక్టుకు రావడంతో తాగునీటి గండం తప్పిందని అధికారులు, జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

వర్షం.. హర్షం



నవతెలంగాణ - ఉండవల్లి

దక్షిణ ద్రోణి తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుంచి వర్షం కురియడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వానకాలం రాకముందే వర్షం కురియడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు.విత్తనాలను సమకూర్చుకొని విత్తుకునేందుకు రైతులు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఎండాకాలంలో మండే ఎండలకు ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు. మృగశిర కార్త ముందే రైతులు పొలం పనుల్లో చేపట్టడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల చివరి నాటికి ముందస్తు వర్షాలకు మిరప పత్తి మొక్కజొన్న తదితర పంటలు సాగు చేసుకునేందుకు మోటర్లు బోర్ల దగ్గర అనుకూలమైన వాతావరణం నెలకొంది. ఏదిఏమైనా అడపదడపగా కురిసిన వర్షాలకు విత్తనాలు వేయడంతో గతంలో త్రీవంగా నష్టపోయినట్లు రైతులు పేర్కొం టున్నారు. ఆపరిస్థితి రాకముందే వ్యవసాయ అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చినుకు పడితే చిత్తడే..


చినుకు పడితే చాలు.. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి దాపురించింది. శుక్రవారం కురిసిన వర్షానికి ఉండవల్లి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై నిరు నిలిచి అధ్వానంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహ రిస్తుండడంతో సమస్యను పరిష్కారానికి నోచుకోని పరిస్థితి నెలకొందన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ధరూర్‌లో భారీ వర్షం ..



ధరూరు : ధరూరు మండలకేంద్రంలో గురువారం భారీ వర్షం కురిసింది. దీంతో ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం నుంచి గద్వాలకి వెళ్లే రహదారిపై రోడ్డుపై పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలిచింది. వర్షపు నీరు పోవడానికి దారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందని వచ్చి పోయి ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుకు ఇరువైపు కాల్వలు మూసుకుపోవడంతో పాటు రోడ్డుపై గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలుస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు నిత్యం అదే మార్గాన వెళుతున్న నీటి నిల్వలను పట్టించుకోకపోవడం గమనార్హం. స్థానిక అధికారులు ఈ విషయమై దృష్టి సారించడంలేదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తెలంగాణ తొలకరి వర్షం..



గట్టు : మండలంలోని అనుకున్న దానికంటే ముందే తొలకరి జల్లులు రైతులను పలకరించాయి. ప్రతి సంవత్సరం జూన్ 20 వరకు తెలంగాణ రాష్ట్రానికి నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వస్తున్న సందర్భాలలో రైతంగం ఖరీఫ్ సీజన్‌లో విత్తులు వేయడానికి వెనక ముందు ఆలోచించే రోజుల్లో ఈ సంవత్సరం క్రోధి సంవత్సరంలో వర్షాలు అనుకున్న దానికంటే ముందుగానే కురుస్తున్నాయి. వర్షాలు మరో రెండు మూడు రోజులపాటు తెలంగాణలో వివిధ జిల్లాల్లో కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ఖరీఫ్ సీజన్లో తొలకరి జల్లులు కురవడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మే 31 నాటికి తెలంగాణ రాష్ట్రంలో ఋతుపవనాలు వస్తాయని జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నైరుతి దిశగా అరేబియా సముద్రం మీదుగా హిమాలయం వైపు తీసుకొస్తున్న ఈ రుతుపవనాలే నైరుతి రుతుపవనాలుగా పిలుస్తారు.. తిరిగి అక్టోబర్ మాసంలో వ్యతిరేక దిశగా పయనిస్తున్న రుతుపవనాలను ఈశాన్య రుతుపవనాలు అని పేర్కొంటారు. ఆ సమయంలో నైరుతికి వ్యతిరేకంగా గాలులు వీస్తాయి. దీనినే ఈశాన్య రుతుపవనాలు అంటారు. తెలంగాణలో ముందే ఋతుపవనాల రాక ప్రారంభమవుతుందని, మునుపెన్నడు లేనివిధంగా ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలు, ఉక్కపోతా అధిక ఉష్ణోగ్రతల మూలంగా ఆకాశం బద్దలయ్యే భూమి భూకంపం వచ్చే విధంగా ఈ ఎండలు మితిమీరడంతో ఈ సారీ వర్షాలు అధికంగా కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు అంటున్నారు. ఎండ వేడిమికి వర్షాలు భారీ స్థాయిలో ఉంటాయని అవి కూడా ముందుగానే ఆగమనం చెందడంతో చెప్పుకోలేని ఆనందం రైతులు ముఖాల్లో నెలకొంది.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ..

పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరుగుతునట్లు తెలిపారు. పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీంగ్ జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలీస్ శాఖ వారు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, జిరాక్స్ కేంద్రాలని మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ప్రథమ చికిత్స అందించుటకు ఏ ఎన్ ఎంలను ఏర్పాటు చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. పరీక్షాకేంద్రాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ వారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో 3,664 మంది విద్యార్థులు 09 పరీక్ష కేంద్రాలలో రాస్తు నట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు సిబ్బంది కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు,





ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావొద్దని సూచి ంచారు. ఈ సమావేశంలో ఆర్.డీ.ఓ రామ్ చందర్ ,డీ. ఎస్.పీ కే.సత్యనారాయణ, ఇంటర్మీడియట్ అధికారి హృదయరాజు , డిప్యూటీడీ.ఎం.హెచ్.ఓ సిద్దప్ప , తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి ..

జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాల్ మండలంలోని బీరెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లుతో పాటు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించి తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం సేకరించాలన్నారు. రైతులకు అక్కడ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కారిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం గిడ్డంగుల రవాణా, రైతుల సాగు ధ్రువీకరణ పత్రాలు, కొనుగోలు , చెల్లింపు, గన్నీ సంచులు , తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు లత్తిపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఓ నర్సింగ రావు, పౌర సరఫరాల శాఖ డీ.ఎం విమల, గద్వాల ఎం.పీ.డీ.వో ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే పనులు పూర్తి చేయాలి

• ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ..అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పున ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన స్వశక్తి మహిళా సంఘాలకు సభ్యులను గుర్తించి స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే



విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసీల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కా రానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందు బాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగు నీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ రైస్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తయిందని, త్వరితగతిన డెలీవరీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, డి ఆర్ డి ఓ నర్సింగ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర, పంచాయతీరాజ్ ఈఈ విజయ్ కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల తదితరులు పాల్గొన్నారు.




లాటరీ పద్ధతిన ఉద్యోగ నియామకాలు

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగుళాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఖాళీల నియామకానికి డాటా ఎంట్రీ ఆపరేటర్ - 11, ఆఫీస్ సబార్డినెట్ - 09, ల్యాబ్ అటెండెంట్ - 03, థియేటర్ అసిస్టెంట్ - 01 కోరకు ప్రకటన జారీ చేయగా, జోగుళాంబ గద్వాల జిల్లా స్థానికులకు మాత్రమే పరిగణలోకి తీసికొని అర్హుల నుంచి వచ్చిన దరఖాస్తుల వివరములు సంబంధించిన జాబితా క్రింది విధంగా విడుదల చేసినట్లు జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులుబీ. ఎం. సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ 672, ఆఫీస్ సబార్డినెట్ 1483, ల్యాబ్ అటెండెంట్ 201, థియేటర్ అసిస్టెంట్ 14 చొప్పున మొత్తం 2370 సేకరించడం జరిగిందని, అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధించిన తుది జాబితా ఈ రోజు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నెల 20 తేదీన ప్రతి పోస్టుకు సంబంధించి లాటరీ ద్వారా పాత ఎంపీడీఓ కార్యాలయం, జోగుళాంబ గద్వాల జిల్లాలో తీయడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని దరఖాస్తుదారులు గమనించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

రైతు బీమా చెక్కు అందజేత



గట్టు : నెల కిందట మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన నల్లారెడ్డి మృతి చెందాడు. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయంను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు చేతుల మీదుగా ఆయన భార్య జయమ్మకు రైతు భీమా ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మొగిలి తిమ్మప్ప, లక్ష్మన్న, మాజీ సర్పంచ్ సామేలు, బాసు నాయుడు, ముతాల్ రెడ్డి, చిన్న తాయప్ప, బాసు గోపాల్, పెద్ద ఇంజన్న, పొగాకు ఈరన్న, నల్ల గట్టు రాముడు, బెంజి మెన్, చెన్నయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల / ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి మిషన్ భగీరథ నీరు వివిధ గ్రామాలకు సరఫరా అవుతూ ఉంది. అదే తరుణంలో కోరకొండయ్య గట్టు దగ్గర వాటర్ ట్యాంకును శుభ్రం చేసేందుకు శనివారం మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు డిగ్రీ ఇంజినీరింగ్ మిషన్ భగీరథ గ్రేడ్ అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు సహకరించాలని కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ధరూర్ రవి

నవతెలంగాణ - ధరూర్

హైదరాబాద్ నగరంలోని మదాపూర్ దస్పల హోటల్ వద్ద టీ పీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లతో సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ ఏర్పాటు చేశారు. జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా కో ఆర్డినేటర్లను మర్యాద పూర్వకంగా కలిసి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోసం కీలక పాత్ర పోషించి, పార్టీకి వెన్నెముక్కగా నిలిచి సేవలు అందించిన వారిని సీఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో టీ పీసీసీ అధికార ప్రతినిధి సామ రామ మోహన్ రెడ్డి, సోషల్ మీడియా స్టేట్ సెక్రెటరీ నవీన్, నాగర్‌కర్నూల్ పార్లమెంటు కో ఆర్డినేటర్ చంటి, గద్వాల జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, లాల్ గౌడ్, రాజ నరసింహ చిరు రంజిత్ వివిధ నియోజకవర్గాల సోషల్ మీడియా వారియర్స్ ఉన్నారు.

